RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి167 పేజీలు 04 మంగళవారం02డిసెంబర్2025




## నేను చర్చకు సిద్ధం

మన సాక్షి గొంతుక డెస్క్ ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఉల్లంఘన జరుగుతుంటే రాష్ట్ర ఎన్నికల సంఘం ఏం చేస్తోందని హరీశ్ రావు ప్రశ్నించారు. శంకుస్థాపన చేసే ప్రాజెక్టులు, రోడ్లు గ్రామీణ ప్రాంతాలకు ఉపయోగపడవా? అని ఆయన నిలదీశారు.విద్యుత్ శాఖ పనితీరుపై కూడా హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యుత్ శాఖను మొత్తం ఆంధ్రప్రదేశ్ అధికారులతో నింపుతున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యమైన బాధ్యతల్లో ఆంధ్ర అధికారులను నియమిస్తున్నారని చెబుతూ, ప్రభుత్వాన్ని తెలంగాణ వారు నడుపుతున్నారా? లేక వెనుక ఉండి ఏపీ వారు నడుపుతున్నారా? అని ప్రశ్నించారు.చర్చకు సిద్ధమని, ఆధారాలతో నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామని హరీశ్ రావు సవాల్ విసిరారు



## తెలంగాణ రైసింగ్ 2047..

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ రైజింగ్ 2047 ను రిలీజ్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఇందులో మూడు రకాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయబోతున్నట్టు ప్రకటించారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (కోర్), పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ (ప్యూర్), రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ (రేర్) గా డివైడ్ చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న సిటీని మొత్తం కోర్ గా నిర్ణయించారు. ఈ కోర్ సిటీలో మెట్రో విస్తరణ, కాలుష్య నివారణ, మూసీ పునరుజ్జీవన, పార్కులను కాపాడటం, అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ఇండస్ట్రీలను బయటకు పంపించడం ఇందులో కీలకంగా ఉన్నాయి. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు వరకు ఉన్న సిటీ మొత్తం ప్యూర్ కిందకు వస్తుంది. రేవంత్ రెడ్డి చెబుతున్న ఫ్యూచర్ సిటీ ప్యూర్ రీజియన్ లోనే ఉండబోతోంది. ప్రస్తుతం హైదరాబాద్ లో ఉన్న కంపెనీలు అన్నీ ప్యూర్ రీజియన్ లోకి రాబోతాయి. అక్కడ అన్ని రకాల మ్యానుఫ్యాక్చరింగ్ వరల్డ్ ను క్రియేట్ చేయబోతున్నారు. ఆర్ ఆర్ ఆర్ నుంచి తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల వరకు ఉన్న ప్రాంతాన్ని రేర్ రీజియన్ కిందికి తీసుకొస్తున్నారు.లఇలా తెలంగాణను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తూ 2047 వరకు దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాలని రేవంత్ రెడ్డి చెబుతున్నారు.



## ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

మన సాక్షి గొంతుక డెస్క్ ఐపీఎస్ అధికారులకు ఐఏఎస్ హెూదా కొనసాగింపుపై సీరియస్ ఆబ్జర్వేషన్స్ చేస్తూ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.శిఖా గోయల్, సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర వంటి అధికారులను ఐఏఎస్ కేడర్‌లో కొనసాగించడంపై హైకోర్టు ప్రశ్నలు లేవనెత్తింది. ఈ అంశంపై డిసెంబర్ 10లోగా వివరాలతో స్పందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది.

## తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయండి



మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీకి రుణాలివ్వాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి 'హడ్కో' చైర్మన్ సంజయ్ కులశ్రేష్ఠను కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణ, ఆర్‌ఆర్‌ఆర్, రేడియల్ రోడ్ల నిర్మాణాలకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలివ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి బెంగళూరు, అమరావతి మీదుగా చెన్నై వరకు గ్రీన్ ఫీల్డ్ రహదారులు, బందరు పోర్టు వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి, బుల్లెట్ ట్రైన్ నిర్మాణాలపై వారి మధ్య చర్చ జరిగింది. గతంలో అత్యధిక వడ్డీ రేటుతో ఇచ్చిన రుణాలకు సంబంధించి రుణ పునర్వ్యవస్థీకరణ (లోన్ రీకన్‌స్ట్రక్షన్) అంశాన్ని సీఎం ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై హడ్కో చైర్మన్ సానుకూలంగా స్పందించారు. సానుకూల వృద్ధి రేటుతో ఉన్న తెలంగాణలో ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రేటుతో దీర్ఘ కాల రుణాలు ఇవ్వాలని సీఎం కోరారు.

## హలో ఇండియా.. ఓ సారి రాష్ట్రంవైపు



మన సాక్షి గొంతుక డెస్క్ పార్టీ అధినేత జగన్ మాట్లాడుతూ అరటి పంటకు గిట్టుధర కల్పించాలని డిమాండ్ చేశారు. అగ్గిపెట్టే, బిస్కెట్ కంటే కూడా అరటి పండు చౌక అయిందన్నారు. రైతుల నుంచి కిలో అరటి పండ్లను 50 పైసలకే కొనుగోలు చేసి మార్కెట్‌లో రూ. 60 నుంచి రూ.70 వరకు అమ్ముతున్నారని తెలిపారు. 'హలో ఇండియా.. ఓ సారి రాష్ట్రంవైపు' చూడండంటూ జగన్ పిలుపు నిచ్చారు.




## ఇక ఉండేవి 4 బ్యాంకులే..

మన సాక్షి గొంతుక డెస్క్ మెగా విలీనం తర్వాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా తో పాటు కెనరా– యూనియన్ బ్యాంక్ విలీనంతో ఏర్పడే మరో బ్యాంక్ మాత్రమే ఉంటాయని కథనంలో పేర్కొంది. మొత్తంగా నాలుగు ప్రభుత్వ బ్యాంకులే సేవలందించనున్నాయి.




## రాజ్ భవన్‌లకు పేరు మార్పు


మన సాక్షి గొంతుక డెస్క్ దేశవ్యాప్తంగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్న రాజ్ భవన్లకు పేరు మార్చింది. ఇక నుంచి రాజ్ భవన్‌లను లోక్ భవన్ లుగా సంబోధించాలని..అధికార, అనధికార జాబితాలు.. పత్రాలు.. సహా మీడియా కూడా ఇదే తరహాలో పేర్కొనాలని స్పష్టం చేసింది. ఈ మేరకు తాజాగా కేంద్ర హెూం శాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఒకవైపు పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలో ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి బీసీ హక్కుల సాధన సమితి బహిరంగ లేఖ...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 1 హైదరాబాద్ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో వ్రాసిన బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ ఇటీవల నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్ష పదవి బీసీ సామాజిక వర్గానికి చెందిన పూర్ణ కైలాష్ నేతకు మీ పార్టీ ప్రకటించడంతో మంత్రి ఆగ్రహంతో పత్రికా ముఖంగా వ్యతిరేకించారని ఇది మంచి సాంప్రదాయం కాదని ఏదైనా సమస్యలుంటే పార్టీ అంతర్గతంగా చర్చించాలి తప్ప ఒక బీసీ వ్యక్తి పట్ల నిర్లక్ష్యంతో నిర్లజ్జగా పత్రికా ప్రకటన చేయడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు.నిన్న నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి భర్తను శనివారం కిడ్నాప్ చేశారని అది కూడా మీకు చెందిన వ్యక్తులు చేశారని అభియోగాలు వస్తున్నాయని మూత్రం తాగించి దారుణంగా హింసించారని బాధాకరమైన వార్తలు వస్తున్న నేపథ్యంలోమీరు తక్షణమే ఖండించాలని బాధ్యతగల మంత్రిగా మీరు హుందాగా వ్యవహరించాలని గత ఎన్నికల్లో మీరు శాసనసభ్యుడిగా గెలుస్తానికి కేవలం ఒక వర్గం ఓట్లతోనే మీరు గెలవలేదని బీసీలు ఎస్సీలు ఎస్టీలు తో పాటు మీ సామాజిక వర్గం వారు కూడా ఓటు వేయడం వల్ల శాసనసభ్యుడిగా గెలిచి మంత్రిగా ఈరోజు మీరు బాధ్యతలు నిర్వహిస్తున్నారని అంతే కానీ కేవలం మీ సామాజిక వర్గం వారి ఓట్లు వేస్తే గెలవలేదని ఇప్పటికైనా బీసీ వ్యతిరేకతకు స్వస్తి పలకాలని ఒక కులం పునాది మీద ఒక నీతిని ఒక జాతిని నిర్మించలేమన్న అంబేద్కర్ మహాశయుని మాటలను గుర్తుకు తెచ్చుకోవాలని ఆయన హితవు పలికారు కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాస్ కోశాధికారి రవి తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన రాజు నాయక్....

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 1 హైదరాబాద్ ఉప్పల్ లో నూతన గృహప్రవేశం ఎన్ఎస్ఎల్ బి ఫ్లాట్ నంబర్ 503 ఉప్పల్ స్టేడియం దగ్గరలో నూతన గృహప్రవేశం జరుపుకుంటున్న జాటోత్ సుగుణ జమ్మిలాల్ కుమారుడు కోడలు జాటోత్ దివ్య నితీష్ లా గృహప్రవేశానికి హాజరై వారి దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు ముఖ్య నాయకులు లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జాయింట్ సెక్రెటరీ లావుడియా పల్లవి రాజు నాయక్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ జాటోత్ సమ్మయ్య నాయక్, గవర్నమెంట్ టీచర్ పోరిక సుజాత గులాబ్ సింగ్, ఐటీడీఏ డిపార్ట్మెంట్ వనిత రవినాథ్, ధరణి, ధన్ రాజ్ నాథ్, మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ రిటైర్డ్ కోర్ర భారతి ధరమ్ సింగ్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఎస్ సి బి భారతి చంద్రశేఖర్, ఎఫ్ సి ఐ మేనేజర్ పోరిక ప్రణీత సర్దార్ సింగ్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏడి సుశీల తిరుపతి నాయక్, ఉదయశ్రీ, సుజాత, టీచర్ అనిత రామ్ సింగ్, పోరిక రజిత మంజీ నాయక్, రైల్వే డిపార్ట్మెంట్ లత వెంకటేష్, ఉష, పార్వతి, మొదలైన బంధుమిత్రులు ముఖ్య నాయకులు నూతన గృహప్రవేశానికి హాజరై జాటోత్ దివ్య నితీష్ లను ఆశీర్వదించి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## త్వరలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్.

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 1 హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ చుట్టూ ఉన్న మున్సిపాలిటీలు గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం కానున్న సందర్భంలో త్వరలోనే హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారనుంది. గ్రేటర్ హైదరాబాద్ జనాభాపరంగా ఇప్పటికే 1.85 కోట్లకు చేరుకుంది. మున్సిపాలిటీల విలీనంతో ఈ జనాభా మరింత పెరుగనుంది. జనాభాకు తగ్గట్టుగా వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. జనాభాతో పాటుగా అభివృద్ధిలోనూ గ్రేటర్ హైదరాబాద్ దూసుకెళ్లనుంది. ప్రపంచంలోనే టాప్ స్థాయిలో హైదరాబాద్ ఈ ఘనత సాధించనుంది. దీంతో ప్రపంచంలోని అనేక దేశాలు పెట్టుబడికి కేంద్రంగా హైదరాబాదును ఎంచుకునేందుకు అనేక అవకాశాలు ఉన్నాయి. పారిశ్రామిక రంగంలో మరియు అభివృద్ధిలో హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారనుంది.

## సైబర్ నేరగాళ్ల వలలో పడకండితెలంగాణ పోలీస్




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 1 హైదరాబాద్ నిషేధిత వస్తువులు వచ్చాయని కాల్స్ మెసేజ్ చేస్తూ భయభ్రాంతులకు గురిచేసి ఎదుటి వ్యక్తి బ్యాంక్ ఖాతాలు కాళీ చేస్తూ కొత్త పంతాలో మోసాలకు దిగుతున్న సైబర్ నేరగాళ్ల వలలో పడకండి అని తెలంగాణ పోలీసులు సూచిస్తున్నారు. పార్సిల్ లో డ్రగ్స్ అని ఫేక్ లింక్స్ పంపుతూ సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని ఈ క్రమంలో తెలంగాణ పోలీసులు ఎక్స్ వేదికగా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు ఎలాంటి వస్తువులు బుక్ చేయకుండానే పార్సిల్ గురించి కాల్స్ మెసేజ్ వస్తే నమ్మి మోసపోవద్దని ఇలాంటి ఫేక్ కాల్స్ తో భయపెట్టి మీ బ్యాంకు ఖాతాలు కాళీ చేస్తారని పార్సిల్ లో డ్రగ్స్ నిషేధిత వస్తువులు ఉన్నాయని భయపెట్టి మీ బ్యాంక్ ఖాతాలు కాళీ చేస్తారని ఎట్టి పరిస్థితుల్లోనూ వీటికి స్పందించకండి అని తెలంగాణ పోలీసులు సూచించారు.

## వ్యాపారంగానేటిచదువులు నేటి విద్యాసంస్థలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 1 హైదరాబాద్ అలనాటి చదువులు సంస్కారం నేర్పితే నేటి చదువులు నేటి విద్యాసంస్థలు వ్యాపారంగా మారాయి. ఈ రెండింటిలోనూ ఒక ప్రధాన తేడా కనిపిస్తుంది. నాటి విద్యలో గురువులకు తల్లిదండ్రులకు ప్రాధాన్యత ఉండేది ఇప్పుడు విద్య విధానంలో చాలా మార్పులు వచ్చాయి. నేడు విద్య ఒక పెద్ద వ్యాపారంగా మారింది. అలాగే తల్లిదండ్రుల మనస్తత్వాలు విద్యార్థులు అవసరాలు కూడా మారాయి. అలనాటి విద్యా విధానంలో విద్యా సంస్థలు సంస్కారం నైతిక విలువలకు ప్రాధాన్యత ఉండేది అలాగే గురువుల పాత్ర కూడా తల్లిదండ్రుల తర్వాత గురు పాత్ర చాలా కీలకంగా ఉండేది. విద్యార్థిని విద్యార్థులకు ఒక క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని సంస్కారాన్ని నేర్పించాలి. అదే ప్రధాన లక్ష్యం కానీ నేటి విద్యాసంస్థలు విద్యావ్యవస్థలో విద్యా ఒక వ్యాపారంగా మారిందని చెప్పవచ్చు. గురువుల పాత్ర తగ్గిపోయింది కేవలం పాఠ్యాంశాలు చెప్పే స్థాయికి పరిమితమయ్యారని మేధావుల అభిప్రాయం. విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాటు సాంకేతికత కారణంగా విద్యార్థుల మనస్తత్వాలు కూడా మారాయి. నేటి విద్య ముఖ్యంగా ఉద్యోగ అవకాశాలు ఆర్థిక ప్రయోజనాలపైనే దృష్టి కేంద్రీకరిస్తుందని అలాగే మొత్తం మీద నాటి విద్య కేవలం జ్ఞానాన్ని పంచితే నేటి విద్యా ధ్యానంతో పాటు వ్యాపార కోణాన్ని కూడా జోడించి దోచుకుంటున్నాయి.ఈ మార్పులు విద్యావ్యవస్థలో సమూల మార్పులను సూచిస్తున్నాయి. దేశంలోని అనేక రాష్ట్రాలలో ఇదే తతంగం కొనసాగుతూ పేదవాడికి అందనంతస్థాయిలో కార్పొరేట్ స్కూలు కార్పొరేట్ కాలేజీలు ఉన్నాయంటే చదువు కొనే విధానం మారాలి. తప్ప వ్యవస్థలో మార్పు అనేది అసాధ్యమని చెప్పవచ్చు.

## కులాంతర ప్రేమలో విజయం... ప్రజల నమ్మకంలో విజయం కోసం వెన్నెల పోరాటం..!



మన సాక్షి గొంతుక గోదావరిఖని ఫెర్టిలైజర్ సిటీ.ఎల్కలపల్లిలో మార్పు పంథా%ా% చదువుకుని ఉద్యోగం రాకపోయినా సమాజ సేవకే ముందుకొచ్చిన వడ్లకొండ వెన్నెల సర్పంచ్ రేస్లో!ఎల్కలపల్లి గ్రామపంచాయతీలో ఈసారి సర్పంచ్ ఎన్నికలు కొత్త దారిలో సాగనున్నాయి. చదువుకుని మంచి ఉద్యోగం దొరకకపోవడంతో నిరుత్సాహపడకుండా, తిరిగి గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ముందుకొచ్చిన వడ్లకొండ వెన్నెల సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగుతోంది..కులాంతర వివాహం చేసుకొని సామాజిక అవరోధాలను చెరిపేసిన వెన్నెల, చదువు ఉన్న యువత గ్రామానికి ఎలా తోడ్పడాలని ఆలోచించాలనే సందేశంతో రాజకీయ రంగంలో అడుగుపెట్టింది. నిరుద్యోగులు, మహిళలు, రైతుల సమస్యలన్నీ దగ్గరగా చూసిన వెన్నెల, ప్రజాప్రతినిధిగా గ్రామాభివృద్ధి కోసం కృషి చేయాలనే సంకల్పంతో ఈరోజు నామినేషన్ వేశారు..గ్రామంలో యువత, మహిళలు, విద్యావంతుల్లో వెన్నెలకి మంచి స్పందన కనిపిస్తోంది. స్వచ్ఛమైన రాజకీయాలకు ప్రతీకగా, అభిలాషలతో కాక అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వస్తున్న వెన్నెల అభ్యర్థిత్వంతో ఎల్కలపల్లిలో ఎన్నికల ప్రచారం మరింత రసవత్తరంగా మారింది

## సనాతన ధర్మ కర్తలకు, గురువులకు పాదాభివందనం




మన సాక్షి గొంతుక గోదావరిఖని పట్టణం.కార్పొరేషన్ ఏరియా.గీత జయంతి శుభాకాంక్షలు తెలిపిన దాసరి. స్వప్న మహేష్...మనిషిగా మనం ధర్మాన్ని పాటించాలి. ధర్మం అంటే బాధ, భయం వదిలి ఎవరి సొంత బాధ్యతలు వారు నిర్వర్తించడం. ధర్మానికి నిజమైన అర్థం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి మోసం చేయకుండా ఒప్పందం ప్రకారం ఏదైనా ఇవ్వడం, తీసుకోవడం.భగవద్గీత, మహాభారత ఇతిహాసములోని భీష్మ పర్వము 25వ అధ్యాయము మొదలు 42వ అధ్యాయము వరకు 18 అధ్యాయములు భగవద్గీతగా ప్రసిద్ధము. కాని గీత ఒక ప్రత్యేక గ్రంథముగా భావింపబడుతుంది. సాక్షాత్తు కృష్ణ భగవానుడు బోధించిన జ్ఞానము గనుక ఇది హిందువుల పరమ పవిత్ర గ్రంథాలలో ఒకటి. సిద్ధాంత గ్రంథమైన భగవద్గీతయందు వేద, వేదాంత, యోగ విశేషాలున్నాయి. భగవద్గీతను తరచుగా “గీత” అని సంక్షిప్త నామంతో పిలుస్తారు. దీనిని “గీతోపనిషత్తు” అని కూడా అంటారు.భగవద్గీతలో భగవంతుని తత్వము, ఆత్మ తత్వము, జీవన గమ్యము, గమ్యసాధనా యోగములు బోధింపబడినవి.భగవద్గీత మహాభారతము యుద్ధానికి ఆదిలో ఆవిర్భవించింది. దాయాదులైన కౌరవ పాండవులు రాజ్యాధికారం కోసం యుద్ధానికి సిద్ధం మయారు. పాండవవీరుడైన అర్జునునకు రథసారథి శ్రీకృష్ణుడు. యుద్ధానికి ఇరువైపువారూ శంఖాలు పూరించారు. అర్జునుని కోరికపై కృష్ణుడు రణభూమి మధ్యకు రథాన్ని తెచ్చాడు. అర్జునుడు ఇరువైపులా పరికించి చూడగా తన బంధువులు, గురువులు, స్నేహితులు కనిపించారు. వారిని చూచి అతని హృదయం వికలమైంది. రాజ్యం కోసం బంధుమిత్రులను చంపుకోవడం నిష్ప్రయోజనమనిపించింది. దిక్కుతోచని అర్జునుడు శ్రీకృష్ణుని “నా కర్తవ్యమేమి?” అని అడిగాడు. అలా అర్జునునికి అతని రథ సారథి శ్రీకృష్ణునికి మధ్య జరిగిన సంవాదమే భగవద్గీత.అలా భగవద్గీత లోని కొన్ని ముఖ్య విషయాలు ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు దాసరి. స్వప్న మహేష్ తెలిపారు. ప్రతి ఒక్క హిందూ ధర్మాన్ని కాపాడే భక్తులకు ఆధ్యాత్మిక గ్రంధాలను భగవద్గీత, రామాయణం, మహాభారతం, శ్రీ అయ్యప్ప లీలా మకరందం, హనుమాన్ చాలీసా వంటి పవిత్ర పుస్తకాలను అందించాలని కోరారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రభుత్వ వేద, కళ పాఠశాల నిర్మిస్తే బాగుంటుందని ప్రముఖ సామాజిక కార్యకర్త ఉత్తమ సామాజిక పురస్కారగ్రహీత దాసరి. స్వప్న మహేష్ ఆశ భావం వ్యక్తం చేసారు...

## ఆదరణ సేవా ఫౌండేషన్ నందు అమన్ జన్మదిన వేడుక





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర పట్టణంలో గల ఆదరణ సేవా ఫౌండేషన్ నందు గ్రామీణ వైద్యులు కాంగ్రెస్ పార్టీ ఎరుపాలెం మండలం నాయకులు మరియు నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ కోటేశ్వరి దంపతుల కుమారుడు అమన్ జన్మదినం వృద్ధుల సమక్షంలో చేయడం జరిగింది.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నా కుమారుని జన్మదినం ఇలాంటి వృద్ధుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఫాదర్ ఏసు నవశకం ఎర్రుపాలెం మండలం ఉపాధ్యక్షులు కొర్లపాటి వెంకటేశ్వరరావు నాగమణి సకిన వీడు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ప్రభావతి బుజ్జి చింతరాల శ్రీనివాసరావు స్వాతి కొత్తపల్లి బాబురావు మేరమ్మ ఆరాధ్య తదితరులు పాల్గొన్నారు.



## రామగుండంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు పునరుద్ధరణ

# ఎంపీ గడ్డం వంశీకృష్ణ కీలక చర్యలు

పెద్దపెల్లి జిల్లా మన సాక్షి గొంతుక గోదావరిఖని రామగుండం ప్రాంతంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం గత రెండు సంవత్సరాలుగా జరుపుతున్న కృషిని మరో ముందడుగుకు తీసుకెళ్లినట్లు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఈ విషయం పై అనేకసార్లు సివిల్ ఏవియేషన్ మంత్రి రామ్మోహన్ నాయుడు గారిని ప్రత్యక్షంగా కలిసి మాట్లాడిన విషయాన్ని ఎంపీ గుర్తుచేశారు.మొదట ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా పరిశీలించిన సైట్‌లో కొండలు ఉండటం, అడ్డంకులు ఉండటం వల్ల వారు ఆ లొకేషన్‌ను రిజెక్ట్ చేశారు. కానీ మేము మళ్లీ వారిని ఒత్తిడి చేసి, ప్రీ–ఫీజిబిలిటీ స్టడీని కొత్త లొకేషన్‌పై నిర్వహించేలా చర్యలు తీసుకున్నాం.రేవంత్ రెడ్డి నాయకత్వంలో రూ. 50 లక్షలు ప్రీ–ఫీజిబిలిటీ స్టడీ కోసం సెంటర్‌కు చెల్లించినట్లు ఎంపీ తెలిపారు. ఈ స్టడీని వేగవంతం చేయడానికి ఈరోజు కూడా సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీలో మంత్రి రామ్మోహన్ నాయుడును మరోసారి కలిసి చర్చలు జరిపినట్లు వంశీకృష్ణ వెల్లడించారు.“వారు నాకు హామీ ఇచ్చారు ఎ డిసెంబర్ 3 లేదా 4 తేదీలలో ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా టీమ్ రామగుండం ప్రాంతాన్ని సందర్శించి, కొత్త ల్యాండ్ సర్వే చేస్తుంది. ప్రీ–ఫీజిబిలిటీ స్టడీ పూర్తయ్యాక భూసేకరణ, తుది నిర్ణయాలకు వెళ్లే అవకాశం ఉంటుంది,” అని ఎంపీ చెప్పారు.ఎయిర్పోర్ట్ స్థాపన వల్ల రామగుండం, సింగరేణి ప్రాంతం, లిపెద్దపల్లి, మంచిర్యాల్, ఆదిలాబాద్ జిల్లాలు సహా మొత్తం పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఎంతో మేలు జరుగుతుందని లిఎంపీ వంశీకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.“ఇది ఒక భారీ ఆర్థిక అవకాశాన్ని తీసుకొస్తుంది. అందరూ సహకరించాలి. మీ ఆశీర్వాదంతో లిరామగుండంలో ఎయిర్‌పోర్ట్ వచ్చేవరకు నేను నిరంతరం కృషి చేస్తాను,” అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ చెప్పారు.

# మధిర పాత శ్మశానవాటిక నిర్లక్ష్యం బహిర్గతం

అడవిలా మారిన శ్మశానవాటిక %–% ప్రజల ఆందోళన నిర్లక్ష్యంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయం ఎస్సీ కాలనీ పెద్దలు మరియు యువకులు శ్మశానవాటికల పరిశీలన కమిషనర్‌కు ఫిర్యాదు





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర ఎస్సీ కాలనీకి చెందిన పాత శ్మశానవాటిక దశాబ్దకాలంగా పూర్తిగా నిర్లక్ష్యానికి గురై పిచ్చిమొక్కలు,ముళ్లపొదలు పెరిగి అడవిలా తయారైపోవడంతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతున్న విషయం స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాత్రివేళ ఆ ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తులు గుమికూడడం, అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నాయన్న భయంతో ప్రజలు కలవరపడుతున్నారు. పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు నిన్న ఎస్సీ కాలనీ ప్రజలు పాత శ్మశానవాటికతో పాటు కొత్త శ్మశానవాటికను కూడా సందర్శించారు.పరిశీలనలో పాత శ్మశానవాటికలో శుభ్రత పూర్తిగా లేకపోవడం, ప్రవేశానికి కూడా మార్గం కనిపించనంతగా పొదలు పెరిగిపోవడం,పర్యవేక్షణ అసలే లేకపోవడం వంటి అంశాలు బయటపడ్డాయి. కొత్త శ్మశానవాటికలో కూడా పలు లోపాలు ఉన్నట్లు వారు గుర్తించారు.అనంతరం గుర్తించిన సమస్యలన్నింటిని మధిర మున్సిపాలిటీ కమిషనర్‌గారికి తెలియజేసి పాత మరియు కొత్త శ్మశానవాటికలను తక్షణమే శుభ్రపరచి ప్రజల వినియోగానికి అనుగుణంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.దశాబ్దకాలంగా ఉపేక్షకు గురైన ఈ సమస్యపై అధికారులు వెంటనే స్పందిస్తారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఎస్సీ కాలనీ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.



## కార్పొరేషన్56 డివిజన్ కు ట్రాన్స్ఫర్ డ్యూటీ ఫండ్

# నుండి 60 లక్షలు మంజూరు చేసిన

మన సాక్షి గొంతుక గోదావరిఖని పట్టణం. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అడిషనల్ కలెక్టర్ అరుణ మున్సిపల్ అధికారులకు డివిజన్ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన తాజా మాజీ కార్పొరేటర్ కొమ్ము వేణు.రామగుండం మున్సిపల్ పరిధి స్థానిక 56వ డివిజన్ తిలక్ నగర్. ద్వారక నగర్ పలు కాలనీలలో బస్తీ వాసుల కు ఇచ్చిన మాటకు కట్టుబడి ఈరోజు ట్రాన్స్ఫర్ డ్యూటీ ఫండ్ నుండి 60 లక్షలు మంజూరు చేసిన శుభ సందర్భంగా తిలక్ నగర్. ద్వారకా నగర్ పలు బస్తీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించడం జరిగింది...ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ కొమ్ము వేణు మాట్లాడుతూ,:-రామగుండం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు 56 డివిజన్ అభివృద్ధిలో భాగంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ట్రాన్స్ఫర్ డ్యూటీ ఫండ్ నుండి 60 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే ముక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ మరియు మున్సిపల్ అధికారులకు డివిజన్ లోని మహిళలు సీనియర్ సిటిజన్ సంపన్న వర్గాల ప్రజలు హర్ష%శీ% వ్యక్తం చేస్తూ




# బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 31 మంది బైండోవర్ సిఐ మధిర రూరల్

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరగాలంటే గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా నిర్వహిస్తున్న మద్యం అమ్మకాలను కట్టడి చేయాలని మధిర రూరల్ సిఐ డి.మధు అన్నారు.మధిర రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిఐ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్న 31 మంది దుకాణ యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో మద్యం మత్తులో ఘర్షణ వాతావరణంతో పాటు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉంటుందని అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లోని కిరాణా షాపుల్లో బెల్ట్ దందా సరికాదని పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలలోని స్థానిక పరిస్థితులు ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందస్తు సమాచారం తెలుసుకోవాలని అన్నారు.ఎన్నికలలో ఎలాంటి సంఘటన జరగకుండా పోలీస్ పెట్రోలింగ్ తో పాటు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేసిన అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్



మన సాక్షి గొంతుక గోదావరిఖని పట్టణం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ ఇందిరమ్మ కాలనీ నాగులమ్మ గుడి సమీపంలో నివాసం ఉంటున్న 45 సంవత్సరాల పన్నాల శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ప్రవేట్ హాస్పిటల్ ల్లో మెరుగైన వైద్యం కోసం అప్పులు చేసి వైద్యం తీసుకొని చేతిలో ఉన్న డబ్బులన్నీ ఖర్చు చేసుకొని ఆర్థికంగా నష్టపోయి ఇబ్బందులు పడుతున్నా పన్నాల శ్రీనివాస్ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ రావడం ఒక ధైర్యాన్నిచ్చిందని డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు పన్నాల శ్రీనివాస్ కు సోమవారం రోజున గోదావరిఖని గాంధీ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ రావడంతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు సోమవారం ఇందిరమ్మ కాలనీలోని శ్రీనివాస్ ఇంటి వద్దకు వెళ్లి భార్య పద్మ కు చెక్కు అందజేయడం జరిగిందని మల్లేష్ తెలిపారు కుటుంబ యజమాని శ్రీనివాస్ మరణించడంతో ఆ కుటుంబం ఆర్థికంగా కష్టాల్లో ఉన్న కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ మనో ధైర్యాన్ని ఇచ్చిందని శ్రీనివాస్ కుటుంబం తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన డైనమిక్ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఒకటవ డివిజన్ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ సోషల్ మీడియా ఇన్ఛార్జి గుర్రాల మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు



# శంకర్‌పల్లిలో భక్తిశ్రద్ధలతో గీతా జయంతి ఉత్సవాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని గీతామందిర్ ఆలయంలో సోమవారం గీతా జయంతి ఉత్సవాలు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తుడు బెజగం రాజేశ్వర్ పద్మావతి దంపతులచే పురోహితులు రాజేశ్వర్ జోషి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శ్రీకృష్ణ భగవానుడిని పూలతో సుందరంగా అలంకరించారు. హెూమం నిర్వహించారు. మహిళలు గీతా పారాయణం చేశారు. జై గీత, జై శ్రీ కృష్ణ నినాదాలతో ఆలయం మారు మ్రోగింది. అనంతరం భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మహిళలు, పుర ప్రముఖులు ఉన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే సహించేది లేదు




మన సాక్షి న్యూస్ : రామకృష్ణాపూర్ :గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యులకు సంబంధించిన ఎలక్షన్లు జరుగుతున్న సందర్భంగా ఎలక్షన్ కోడ్ అమల్లో ఉందని ఇట్టి పరిస్థితుల్లో ఎవరైనా ఎదుటి వ్యక్తుల మనోభావాలు దెబ్బ తీసేటట్లు తిట్టినా వారి గురించి అసభ్యకరమైన పోస్టులు సోషల్ మీడియా ద్వారా పెట్టిన ఇతర వర్గాల మధ్య చిచ్చు రేగే విధంగా ఎలాంటి అసభ్యకరమైన మాటలు మాట్లాడిన వారి పైన చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకుంటామని రామకృష్ణాపూర్ ఎస్సై జి .రాజశేఖర్ తెలిపారు. అలాగే ఎన్నికల సమయంలో అవాంఛనీయ సంఘటనలు సృష్టించిన వారిపైన ఎలక్షన్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ విధంగా నమోదైన ఎలక్షన్ కేసులు ఈ ఎలక్షన్స్ అయిపోయినా కూడా పోలీస్ స్టేషన్ రికార్డులో ఉంటాయని కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు పాల్పడకూడదని ఎన్నికల సమయంలో పోలీసు వారు చెప్పిన నియమాలు పాటించాలన్నారు. ప్రచార కార్యక్రమాలు చేసేటప్పుడు సంబంధిత అధికారుల నుండి పర్మిషన్ తీసుకున్న తర్వాతేనే ప్రచారం చేయాలని ప్రచారంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఎలక్షన్ అనేది పార్టీలకు అతీతంగా జరుగుతాయని కాబట్టి వ్యక్తిగత విమర్శలు చేసుకోకూడదు అన్నారు. అభ్యర్థులు ప్రజలు పోలీసులకు సహకరించాలని రామకృష్ణాపూర్ ఎస్సై జి .రాజశేఖర్ కోరారు

# గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు వేగవంతం చేయండికమిషనర్‌శశాంక్‌ఆదేశాలు



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 01:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8,9 తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక్ ఐఏఎస్ అధికారులు ఆదేశించారు.సోమవారం ఆయన రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు, పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ %ఒ% కమిషనర్ డి.ఎస్. చౌహాన్‌లతో కలిసి అన్ని విభాగాల హెడ్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమ్మిట్‌కి వచ్చే దేశీయ,అంతర్జాతీయ అతిథులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు అందించేలా శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.విద్యుత్, ఇంటర్నెట్,రవాణా,త్రాగునీరు,పారిశుద్ధ్యం, పార్కింగ్,హెలిప్యాడ్లు వంటి వ్యవస్థల్లో అంతరాయం లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. అవసరమైన చోట మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని చెప్పారు.సమ్మిట్ రూట్ల వెంట పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని,చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని,మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని కమిషనర్ పేర్కొన్నారు.సమీక్షలో ప్రోటోకాల్ సెక్రటరీ నర్సింహా రెడ్డి,హెచ్‌ఎంవీఎస్‌ఎస్‌బీ ఎండి కె.అశోక్ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి,ఆర్ %ఒ% బి,ఫైర్,ట్రాన్స్‌పోర్ట్,ఆర్టీసీ,టిజిఎస్పీడిసిఎల్, టూరిజం,ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

పోచంపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిగా

# గుండెబోయిన కళావతి.



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ సర్పంచుల ఎన్నికలలో భాగంగా గుర్రంపోడు మండలంలోని పోచంపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోచంపల్లి గ్రామానికి చెందిన గుండెబోయిన కళావతి సత్యనారాయణను పార్టీ సభ్యులు గ్రామ పెద్దల సమక్షంలో సమిష్టిగా నిర్ణయించి బలపరిచినట్లు పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైరు సైదులు ముదిరాజ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో తాము సమిష్టిగా నిర్ణయించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండెబోయిన కళావతి సత్యనారాయణను పోచంపల్లి గ్రామంలో భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.



నామినేషన్ వేసిన సంద్రుగు సతీష్

# సతీమణి స్రవంతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి చేగుంటచేగుంట గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని వారు కోరుతూ సోమవారం నాడు  సర్పంచ్ రిజర్వేషన్లలో భాగంగా బిసి మహిళా రిజర్వ్ స్థానం కావడంతో సర్పంచ్ అభ్యర్థిగా చేగుంట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద్రుగు సతీష్ సతీమణి సంద్రుగు స్రవంతి సతీష్ సోమవారం నాడునామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నన్ను చేగుంట సర్పంచ్ గా గెలిపిస్తే దుబ్బాక  కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో చేగుంట అభివృద్ధికోసం కృషి చేస్తాను చేగుంట పట్టణాన్ని అభివృద్ధి చేయాలి అంటే కష్టపడే వ్యక్తి కావాలి కాబట్టి నన్ను గెలిపిస్తే ప్రజల సంక్షేమం కోసం పాటుపడతాను ప్రతి వ్యక్తీ సమస్యను నాసమస్యగా తీసుకొని పరిష్కరిస్తారని సమాజ సేవకురాలుగా ప్రజలతో మమేకమై నీతి నిజాయితీతో పనిచేసి చేగుంట పట్టణాన్ని అభివృద్ధి చేసిచూపిస్త అని హామీ ఇస్తు చేగుంట ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తానని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ చేగుంట మాజీ పిఎసిఎస్ చైర్మన్ సంద్రగు స్వామి యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ అవసుల బ్రహ్మం సిద్ది రెడ్డి సోమ పెద్ద వెంకటేష్ సంద్రగు రవి రాజు రమేష్ చేగుంట ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



కాంగ్రెస్ పార్టీ కండువా కాప్పి పార్టీలోనికి ఆహ్వానిచ్చిన

# ఎమ్మెల్యే కుందురు జైవిర్ రెడ్డి

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గంనిడమనూరు మండలం నారమ్మగూడెంలో కొండా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నారమ్మ గూడెం గ్రామానికి చెందిన16 కుటుంబాలు  కాంగ్రెస్ పార్టీ లొ చేరారు. వీరందరిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన స్థానిక శాసనసభ్యులు  కుందూరు జయవీర్ రెడ్డి ఈ కార్యాక్రమం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టికెజికెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా

# బాల్నే వెంకటమల్లయ్య గౌడ్



స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 01, (మనసాక్షి గొంతుక):తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాల్నే వెంకటమల్లయ్య గౌడ్ ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట పట్టణంలో నవంబర్ 28, 29, 30 తేదీలలో జరిగిన తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలో వెంకటమల్లయ్య మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన పెద్దల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. నాయొక్క బాధ్యతకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

సిద్దారం  గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా

# తోటకూర లక్ష్మణరావు



సత్తుపల్లి డిసెంబరు 1. మన సాక్షి న్యూస్:సిద్ధారం గ్రామపంచాయతీ, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, మండల పరిధిలోని, గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో, సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామంలో ఎన్నికల హడావుడి సందడి మొదలైంది. పంచాయతీ ఎన్నికలు జరగను నేపథ్యంలో, సర్పంచ్ అభ్యర్థిగా తోటకూర  లక్ష్మణ్ రావు. ను, కాంగ్రెస్ నాయకులు సలగుల్ల నరసింహారావు. శివ వేణు ఆధ్వర్యంలో,ఎంపిక చేశారు, ఇందులో భాగంగా,కాంగ్రెస్ యొక్క అభివృద్ధి ఫలాలు, ప్రజలకు ప్రజల యొక్క అవసరాలు తెలుసుకొని  తీర్చడానికి, ఎప్పుడు ముందుంటానని  తెలియజేస్తూ,కాంగ్రెస్ యొక్క అభివృద్ధిని, తెలియజేస్తూ, ప్రజలం ప్రజల యొక్క మద్దతును  పొందుతున్నారు. గ్రామ పంచాయతీలు రాజకీయం రసవత్వంగా మారింది.  కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని యువ కాంగ్రెస్ నాయకులు తెలియజేస్తున్నారు. వచ్చిన మండల కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.  కార్యక్రమంలో, కాంగ్రెస్ గ్రామ నాయకులు. మట్టా చెన్నారావు గుత్త వసంతరావు మరిడి రామారావు గోలమూడి మధుబాబు గోలమూడి కృష్ణయ్య నక్క ఆదినారాయణ తాళ్ల రాజేంద్ర, తాళ్ల రాజేంద్ర. గద్దల రామకృష్ణ కొండ వినయ్ గద్దల హర్ష. సాధు వసంతరావు సాధు మాధవ్. సింగపూర్ సింగపూగు, అశోక్. తదితరులు యువకులు పెద్దలు నాయకులు పాల్గొన్నారు.



# మొబైల్ ఫోన్ పోతే సంబదిత

## పోలీస్ స్టేషన్లో  పిర్యాదు చేయండి...

జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ...

జగిత్యాల జిల్లా డిసెంబర్ 01 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర

మొబైల్ ఫోన్ పోయిన,చోరికి గురైనా %షుషు.ఎవఅతీ.స్త్రశీఱ.ఱఅ% సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి....జగిత్యాల జిల్లా పరిధిలో  పోగొట్టుకున్న, చోరికి గురైన 28 లక్షల విలువగల 136  మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత...సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ  అన్నారు. .జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో... పోగొట్టుకున్న, చోరి గురైన 27 లక్షల విలువగల 136  సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు.



కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు అండగా

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

పరిహారం మంజూరుకు  సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్



ఉత్తర తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంది ఆదుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా కల్పించారు. సోమవారం తెలంగాణ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సెక్రటేరియట్లో కలిసి కొండగట్టు అగ్ని ప్రమాద ఘటనను ముఖ్యమంత్రికి వివరించారు. అర్ధరాత్రి మంటలు అంటుకొని దుకాణాలు కాలిపోయాయని, దుకాణాలను నమ్ముకొని జీవిస్తున్న వారు సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారని ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి వివరించారు. ప్రభుత్వం తరపున అగ్ని ప్రమాద  బాధితులకు రూ. 5 లక్షల పరిహారం మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించారు. పరిహారం అందజేయడానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అగ్ని ప్రమాద నివేదికను తయారుచేసి  పంపించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పరిహారం మంజూర్ చేయాలని కోరగానే  సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి  ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.



# పంట అవశేషాలు తగలబెట్టవద్దు

## ధనసరి పుల్లయ్య  జిల్లా వ్యవసాయ అధికారి

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్


చింతకాని మండలం వందనం గ్రామంలో రైతులకు పంట అవశేషాలు తగలబెట్టవద్దు అని జిల్లా వ్యవసాయ అధికారి ధనసారి పుల్లయ్య అవగాహన కల్పించడం జరిగింది. భూముల్లో మేలు చేసే సూక్ష్మ క్రిములు లక్షల సంఖ్య లో ఉంటాయని,అవి ఉండటం వలన భూమిలో సేంద్రీయ పదార్థం ఏర్పడుతుందని ఒకవేళ భూముల్లో అవశేషాలు తగలబెట్టినట్లయితే సూక్ష్మ జీవులు చనిపోయి భూమి నిస్సారం అవుతుందని తెలిపారు.రైతులు రోటావేటర్ ద్వారా అవశేషాలు కలియదున్ని నీరు పెట్టి సూపర్ ఫోస్ఫేట్ చల్లితే అవశేషాలు మురిగి ఎరువు తయారవుతుంది అని తెలిపారు.రైతు అవసరం అయినంత మాత్రమే ఎరువులు వాడాలని సూచించారు.ఈ సమావేశం లో మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస, వ్యవసాయ విస్తరణ అధికారి ఆయేషా మరియు రైతులు పాల్గొన్నారు



# గ్రామ పంచాయితీ నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలించిన జిల్లాఎస్పి శ్రీఅశోక్ కుమార్ఐపీఎస్

నామినేషన్ కేంద్రాలలో వద్ద పటిష్ట బందోబస్తు....

జగిత్యాల జిల్లా డిసెంబర్ 01 మనసాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధమధుసూదన్)



రెండవ  విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా రాయికల్ మండలంలోని ఆలూరు, సారంగాపూర్ మండలంలోని లచ్చక్క పేట గ్రామంలోని సర్పంచ్ ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్ల ప్రక్రియను అక్కడ అధికారులతో అడిగి తెలుసుకుని  నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ  తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను పంపవద్దని అన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ( మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ) ను ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు.

# స్థానికసంస్థల ఎన్నికల్లో,కాంగ్రెస్

## పార్టీగెలుపుకోసంకార్యకర్తలుకష్టపడి పనిచేయాలి:

## కొండ వినయ్ మధుబాబు.

సత్తుపల్లి డిసెంబర్ 1 మన సాక్షి న్యూస్ :



స్థానిక సంస్థల సర్పంచ్, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గ్రామంలో కార్యకర్తలు కష్టపడి పనిచేయవలసిన అవసరం ఉందన్నారు. అవసరాన్ని పార్టీ శ్రేణులకు సూచించారు.గ్రామస్థాయిలో కాంగ్రెస్ శక్తి మరింత బలోపేతం కావాలంటే ప్రతి కార్యకర్త బాధ్యతగా ముందుకు రావాలని తెలియజేశారు.ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరేలా కృషి చేయాలి.ప్రజలతో మమేకమై పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.ఐక్యతతో ముందుకు సాగితే కాంగ్రెస్ విజయం ఖాయమని, వ్యక్తం చేశారు.ప్రజల విశ్వాసమే పార్టీ బలమని,గెలుపే మన లక్ష్యమని హితవు పలికారు.సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించేలా ప్రతి కార్యకర్త తన వంతు పాత్ర పోషించాలని అన్నారు. ఎక్కువగా యువతను ఆకర్షించే, కార్యక్రమాలు. చేపట్టాలని, మీడియా కు ప్రకటనలో తెలిపారు.



## ఎస్ కే బాబా హెూటల్ ప్రారంభించిన,

## చైర్మన్ మువ్వ విజయ్ బాబు:

సత్తుపల్లి డిసెంబర్ 1 మన సాక్షి న్యూస్:

ఎస్ కే బాబా హెూటల్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న చైర్మన్ మువ్వాసత్తుపల్లి పట్టణం లో ఏర్పాటుచేసిన, ఎస్.కె బాబా ఎస్.కెహెూటల్ ప్రారంభోత్సవం లో పాల్గొని, వారి వ్యాపార అభివృద్ధిని ఆకాంక్షించి చైర్మన్ మువ్వా విజయబాబు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోటూరి మానవతా రాయ్ . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా, అభిమానులు పాల్గొనడం జరిగింది.

# 500 మంది కార్యకర్తలతో వచ్చి సర్పంచ్ పోటీకి నామినేషన్ వేసిన జటావత్ సోమనాథ్ నాయక్

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కలిసొచ్చినలింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్





పెద్దవూర మండలం చింతపల్లి గ్రామపంచాయతీ చింతపల్లి తండా వాస్తవ్యులు జటావత్ సోమనాథ్ నాయక్ కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది ఇట్టి నామినేషన్ కార్యక్రమంలో భాగంగా తండా మరియు గ్రామము నుండి సుమారు 500 మంది కార్యకర్తలు మరియు మాజీ జెడ్పిటిసి కృష్ణారెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ సత్యనారాయణ రెడ్డి మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి మాజీ ఎంపీటీసీ జ్యోతి కృష్ణ , గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి మాజీ వార్డ్ నెంబర్లు మరియు ముఖ్య కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మేడారం సర్పంచి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన

# మేడారంవీరు పాలు (బ్రహ్మన్న )

పెద్దపల్లి జిల్లా మన సాక్షి గొంతుక రామగుండం

ప్రజా సేవకుడుగా పనిచేస్తా ప్రజలే నా కుటుంబం ప్రజాసేవకే అంకితం- మేడారం వీరు పాలు బ్రహ్మన్నపెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మేడారం గ్రామంలోని మేడారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మేడారం వీర్ పాల్( బ్రహ్మన్న ) ప్రజాబలంతో ర్యాలీగా ప్రజల మధ్యలో కాలినడకతో వెళుతూ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది . ఈ సందర్భంగా బీర్ పాల్ బ్రాహ్మణ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను మేడారం గ్రామపంచాయతీ అభ్యర్థిగా నిలబెడుతున్నటువంటి ప్రజానీకానికి ఒక ప్రజాసేవకుడిగా ఉంటూ ప్రజలే నా జీవితం ప్రజా లక్ష్యమే నా జీవితం అంటూ ఎవ్వరికి ఎలాంటి ఆపద వచ్చినా అన్నివేళలా మీకు ఉంటానంటూ రాజ్యాధికారం అనే స్వార్థం లేకుండా ప్రజలే నా దేవుళ్ళు ప్రజాసేవే కే అంకితం అనే నినాదంతో ముందుకు వస్తున్నానని అలాగే ప్రజలు మీరు నన్ను నమ్మి మీకు ఎలాంటి ఆపద వచ్చిన రాత్రి పగలు తేడా లేకుండా 108 కు ఫోన్ చేస్తే ఎలాగైతే మీకు అందుబాటులో ఉంటుందో అలాగే నాకు ఫోన్ చేయగానే నా కుటుంబం లాగా మీ ముందు ఉంటూ నా కుటుంబం అనే విధంగా ఆర్థికంగా కూడా ఆపదలో మిమ్మల్ని ఆదుకుంటానని చెప్తూ మీరు నా పైన నమ్మకంతో గెలిపిస్తారని ఆశీర్వదిస్తారని ఒక ప్రజా సేవకుడిలా ముందు వస్తానని గ్రామ అభివృద్ధి దయంగా ముందుకు కొనసాగుతానని ప్రభుత్వ అధికారుల నుండి కానీ ప్రజాప్రతినిధుల నుండి కానీ గ్రామం కోసం ఇలాంటి పనినైనా వారు అవునన్నా కాదన్నా తప్పకుండా గ్రామ సమస్యను పరిగ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే మీ గ్రామం సమస్యను నెరవేరుస్తానని మేడారం వీరప్పలాల్ బ్రహ్మన్న తెలిపారు.





# కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గంనిడమనూరు మండలం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా శేషరాజు సంధ్య శ్రీను నిడమనూరు సర్పంచిగా నామినేషన్ వేయడం జరిగింది. కావున నిడమనూరు గ్రామపంచాయతీ ప్రజలు అందరూ ఆశీర్వదించగలరని మనవి



# బిఆర్ఎస్ పార్టీ లో, చేరిన దుబ్బాక చందు యశోద. దంపతులు

సత్తుపల్లి డిసెంబర్ 1 మన. సాక్షి న్యూస్ :బిఆర్ఎస్ పార్టీ లో చేరిన దుబ్బాక చందు యశోద. దంపతులు, వారితో పాటు మరో 15 కుటుంబాలుసత్తుపల్లి మండలం సదాశివునిపేట గ్రామానికి చెందిన దుబ్బాక చందు%-%యశోద దంపతులు మరియు వారితో పాటు మరో 15 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య గారు దుబ్బాక చందు యశోద ను సదాశివునిపేట బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కూసంపూడి మహేష్, తుంబూరు దామోదర్ రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు, షేక్ రఫీ, మల్లూరు అంకంరాజు, అద్దంకి అనిల్, చంద్ పాషా, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, వినుకొండ వెంకటరామయ్య, పర్స కృష్ణ, సుబ్బారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యం...

### సర్పంచ్ అభ్యర్థిగా పిన్నింటి కావ్య శ్రీ బాపురెడ్డి నామినేషన్ దాఖలు

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం మండలంలోని చినరామచర్ల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ జోష్ కొనసాగుతోంది. గ్రామ కాంగ్రెస్ తరపున పిన్నింటి కావ్య శ్రీ బాపిరెడ్డి తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై పిన్నింటి కావ్య శ్రీ కు మద్దతు తెలిపారు.నామినేషన్ అనంతరం మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, తాగునీరు, రహదారులు, వ్యవసాయ సౌకర్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. గ్రామంలో పలు సామాజిక కార్యక్రమాలు చేశానని పేర్కొన్నారు. ప్రజలు ఆశించిన మార్పు తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.గ్రామంలో ఎన్నికల వేడి పెరుగుతున్న నేపథ్యంలో పిన్నింటి పిన్నింటి కావ్య శ్రీ బాపిరెడ్డి నామినేషన్ కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో గ్రామములోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన జంగిటి సంగీత, విద్యానాథ్

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం మండలంలోని , పడమటి కేశవాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ జోష్ కొనసాగుతోంది. గ్రామ కాంగ్రెస్ తరపున జంగిటి సంగీత, విద్యానాథ్ తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యానాథ్‌కు మద్దతు తెలిపారు.నామినేషన్ అనంతరం జంగిటి సంగీత విద్యానాథ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, తాగునీరు, రహదారులు, వ్యవసాయ సౌకర్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. గ్రామంలో పలు సామాజిక కార్యక్రమాలు చేశానని పేర్కొన్నారు. ప్రజలు ఆశించిన మార్పు తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.గ్రామంలో ఎన్నికల వేడి పెరుగుతున్న నేపథ్యంలో జంగిటి సంగీత, విద్యానాథ్ నామినేషన్ కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో గ్రామములోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు